గురుకుల మృతులకు నష్ట పరిహారం చెల్లించాలి

సిటింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : విదసం డిమాండ్

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం గురుకుల పాఠశాలలో మరణించిన ఇద్దరు బాలికలకు నష్ట పరిహారం చెల్లించి, బాలికల మరణాలు , వ్యాధి వ్యాప్తి పై సిట్టింగ్ న్యాయ మూర్తిచే విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండు చేసారు. గురువారం కురుపాంలో జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పచ్చ కామెర్లు వ్యాధితో పదవ తరగతి విద్యార్థినులు పువ్వుల అంజలి, తోయక కల్పన మరణించడం, ఒక టీచరుతో సహా 140 మందికి విద్యార్థినులు తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలైన సంఘటన పై చలించిన విదసం ఐక్య వేదిక ప్రతినిధులు గురువారం కురుపాం గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చోటుచేసున్న మరణాలు, వ్యాధుల పై బాలికలు, వారి తల్లిదండ్రుల నుండి కీలక సమాచారం సేకరించి జరిగిన నష్టానికి, పరిష్కార డిమాండ్ల తో కూడిన నివేదికను కురుపాం పర్యటనలో ఉన్న కలెక్టరుకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ పాఠశాలలో నీటి కాలుష్యం, అపరిశుభ్ర, కారణంగా సెప్టెంబర్ 25, అకోబర్ 1 తేదీల్లో వ్యాధి సోకి అంజలి, కల్పన అను ఇద్దరు బాలికలు చనిపోతే నేటికి వారి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.. ఈ రెసిడెన్షియల్ స్కూల్లో వసతులు సరిగా లేకే వ్యాదుల తీవ్ర స్థాయిలో వ్యాపించాయని 609 మందికి ఒకే డైనింగ్ హాలు, చిన్న చిన్న హాలుల్లో క్లాసు రూమ్, క్లాసు రూమ్ లోనే పడక వంటి దుర్భర పరిస్థితుల్లో పిల్లలు చదువులు నెట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మొత్తం పిల్లల్లో మూడోవంతు మంది ఒకేసారి సిక్ అవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమని దీనికి ఏ.ఎన్.ఎమ్ వంటి అమాయక కింది స్థాయి సిబ్బందిని సస్పెండ్ చేసి అసలు దోషులను ఉన్నతాధి కారులు కాపాడుతున్నారని దుయ్యబట్టారు. ఐ టి డి ఏ, జిల్లా వైద్య అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఈ ఘటనకు బాధ్యత వహించాలని , వారిపై సిట్టింగ్ న్యాయ మూర్తిచే విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టరును కోరామన్నారు...ఈ కార్యక్రమంలో జాజి ఓంకార్, బూల భాస్కర రావు, పి నాగ భూషణం మరియు పార్వతీపురం జిల్లా విదసం ఇంచార్జి బొమ్మాళి సుందర్ రావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను గురువారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పంపిణీ చేశారు. సీతానగరం గ్రామం చెందిన సత్తూరి విజయ్ కుమార్‌కు 1,40,455 రూపాయల చెక్కును, పార్వతీపురం మండలం దాలినాయుడు వలస గ్రామానికి చెందిన పోలా రమేష్ బాబు కుటుంబ సభ్యులకు 1,88,037రూ,, చెక్కును పట్టణంలోని కొత్తవలస ఆరో వార్డుకి చెందిన స్వామినాయుడు కుటుంబ సభ్యులకు 1,30,176 రూ. చెక్కును ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేత

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని టికే జమ్ము పంచాయతీ పరిధిలో గిరివన సహజ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నాబార్డ్ వారి సహకారంతో ఆర్చ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో 50 మంది గిరిజన రైతులకు సబ్సిడీపై ఆయిల్ ఇంజిన్ లు పవర్ వీడర్లు టార్పాలిన్లు ఇవ్వడం జరిగిందని ఆ సంస్థ సిఈఓ బిడ్డిక సుగ్రీవులు తెలియజేసారు. రైతులు ఈ పరికరాలను సక్రమంగా వినియోగించుకోవాలని అయన కోరారు. ముఖ్యంగా పరికరాల పంపిణీ ఆర్చ్ స్వచ్ఛంద సంస్థ బోర్డు అఫ్ డైరెక్టర్స్ సహకారం ఉందని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అడ్డాకుల భారతి ఎఫ్‌పిఓ చైర్మన్ కూరంగి కళావతి గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ చందు బోర్డు అఫ్ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

పొగాకు రహిత జిల్లాగా మార్పు చేద్దాం

విశాలాంధ్ర-పాలకొండ : పొగాకు రహిత జిల్లాగా మార్పు చేసేందుకు యువత ముందుకు రావాలని పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపర్‌అంటేడ్ డాక్టర్ కడియం చిరంజీవి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ టొబాకో యూత్ ఫ్రీ క్యాంపెయ్యన్లో భాగంగా 60 రోజులపాటు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు ముఖ్యంగా యువత సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ ధూమపానానికి దూరంగా ఉండాలని గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని వీటివల్ల ఎన్నో అనర్థాలు వస్తాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రవికుమార్ వైద్య నిపుణులు డాక్టర్ భాగ్యశ్రీ ఎన్‌టిసిపి సోషల్ వర్కర్ భవాని ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసులు తగ్గుముఖం... పరిస్థితి అదుపులో ఉంది

కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో అస్వస్థతకు గురైన పిల్లల కేసులు తగ్గుముఖం పట్టాయని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు వివరించారు. సీజనల్ వ్యాధులు, మందుల పంపిణీ, ఆసుపత్రిల్లో పరిశుభ్రత, ఆసుపత్రిల్లో రోగ నిర్ధారణ సేవలు,పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 82 మంది విద్యార్థులను డిశ్చార్జ్ చేసి, వారి ఇళ్లకు పంపినట్లు తెలిపారు. మరి కొందరు విద్యార్థులు గురువారం డిశ్చార్జ్ కానున్నారని, కేసులు పూర్తిగా తగ్గుతూ వస్తున్నట్లు కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ %ఒ% ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ఎస్డీసి ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, డీఎస్ఓ ఎం.బాలసరస్వతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎం.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

సొంత ఆదాయ వనరులపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-వీరఘట్టం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.వెంకట రమణ ఆధ్వర్యంలో గురువారం సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు సొంత ఆదాయ వనరులు సమకూర్చుట కొరకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలంలోని గ్రామానికి చెందిన బౌరోతు సాయి (23) పురుగుల మందు తాగి మృతి చెందాడు స్థానిక ఎస్సై జి.కళాధర్ తెలిపిన వివరాలు ప్రకారం బౌరోతు సాయి అనే వ్యక్తికి 13నెలల క్రితం కాంచన అనే అమ్మాయితో వివాహం జరిగినది. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు వచ్చి బుధవారం పురుగులు మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించి రిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించగా గురువారం చికిత్స పొందుతూ మరణించాడు, తల్లిదండ్రులు మోహన్‌రావు విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన బాలికలను ఏఐటియుసి ఏపీ శ్రామిక మహిళ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బలగ రాధ పరామర్శ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన విషాదకర సంఘటన గిరిజన బాలికలకు ఒకేసారి 120 మంది విద్యార్థులకు పచ్చకామెర్ల వ్యాధి బారిన పడి పార్వతీపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికల్ని ఏఐటియుసి ఏపి శ్రామిక మహిళ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మరియు స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ గురువారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని పిల్లలు ఇంతమందికి ఒకేసారి పచ్చకామెర్లు వ్యాధి ఎందుకు సోకిందని ప్రశ్నించడం జరిగింది. వైద్యుల రిపోర్ట్ ప్రకారం వారు కలుషితమైన నీరు త్రాగడం, పారిశుద్ధ్యం లోపం వలన జరిగిందని వైద్యులు తెలిపారు. అనంతరం ఆమె ఆధ్వర్యంలో తన చేతుల మీదుగా 87 మంది పేషెంట్లకు ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా ఏఐటియుసి యూనియన్ గా అధికారులతో మాట్లాడి మంచి వసతులు సమకూరడానికి గురుకుల పాఠశాలలో అడుగుతామని హామీ ఇచ్చారు. అలాగే చనిపోయిన పిల్లల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా 10 లక్షలరూపాయలు ఇమ్మని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చంద్రమౌళి, రమాదేవి, ఎన్జీవో రత్న ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

చోరీ చేసిన కంప్యూటర్‌లు స్వాధీనం... కేసు నమోదు : ఎస్ఐ పి.నారాయణరావు

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని గుమ్మ రైతు సేవా కేంద్రం, ఆయుస్మాన్ వైద్య సేవ కేంద్రంలో అక్టోబర్ 7న చోరీ చేయబడిన కంప్యూటర్ లను అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నుంచి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు ఎస్ ఐ పి.నారాయణ రావు తెలిపారు. గురువారం సాయంత్రం రిమాండ్ కు పంపుతున్నా సందర్భంగా మాట్లాడుతూ దొంగిలించిన కంప్యూటర్‌లను పార్వతీ పురం తీసుకుని వెళ్లి అమ్ముకునే ప్రయత్నంలో గుమ్మ చిట్టి గెడ్డ వద్ద అనుమానాస్పదంగా ఉన్న బర్లి చందు(19) సింగుమహంతి అవినాష్(18) లను అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారి నుండి కంప్యూటర్ లు -2, యుపిఎస్‌లు 2, కీ బోర్డు లు-2, మౌస్‌లు-2 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దొంగ తనానికి గురైన కంప్యూటర్‌ల విలువ లక్ష రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. నిందితుల అక్టోబర్ 6 రాత్రి 11గంటలు సమయంలో పట్టకారుతో రైతు సేవా కేంద్ర, ఆయుస్మాన్ సేవా కేంద్ర తలుపులు తెరిచి కంప్యూటర్ లను దొంగతనం చేసినట్లు అంగీకరించారని

రోడ్డు ప్రమాదంలో డీలర్ సుధాకర్ మృతి

విషమంగా బార్య కల్యాణి పరిస్థితి

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని సీతానగరం ఫ్లైఓవర్ వంతెన వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందగా, అతనిభార్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వివరాలు పరిశీలిస్తే మండలంలోని అప్పయ్యపేట గ్రామానికి చెందిన సుధాకర్ సీతానగరం నిత్యవసర వస్తువుల పంపిణీ డీలర్‌గా పనిచేస్తున్నాడు. డీలర్ అంబటి సుధాకర్ (45) తనభార్య కళ్యాణితో కలిసి స్కూటీ ద్విచక్ర వాహనంపై సీతానగరం వచ్చి కూతవేటు దూరంలోఉన్న అప్పయ్యపేట తిరిగి వెళుతున్న సమయంలో రోడ్డుపై గతుకులను తప్పించే సమయంలో విజయనగరం నుండి పార్వతీపురం వైపు వెళ్తున్న ఆర్టీసీబస్సు ఢీకొని భార్యాభర్తలు ఇద్దరికీ తీవ్రగాయాలు తగిలి సీరియస్ కావడంతో వెంటనే 108 వాహనంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆసుపత్రిలో చేరిన కొద్దిక్షణాలలో డీలర్ సుధాకర్ మృతిచెందగా, అతని భార్య కళ్యాణి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో విజయనగరం రిఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలున్నారు. ఇదిలా ఉండగా ఈప్రమాదం జరగడానికి ప్రధానకారణం సీతానగరం ఫ్లైఓవర్ వద్ద ఉన్నగుంతలే. ఫ్లైఓవర్ వద్ద గుంతలతోపాటు పూర్తిగా చీకటిమయం కావడం కూడా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రతిరోజు ప్రమాదాలు అనునిత్యం జరుగుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలప్రజలు అంతా కోరుతున్నారు. డీలర్ సుధాకర్ మృతిపట్ల మండలంలోని నాయకులు, పలువురు అధికారులు, మండలంలోని డీలర్లు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీవో తక్షణమే రద్దు చేయాలి

గ్రామ సభలో గిరిజన సంఘం తీర్మానం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని కితలంగి పంచాయితీలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ప్రధానంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు జీవో2.13.51. తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్, కార్యదర్శికి తీర్మానం ఇవ్వడం జరిగిందని గిరిజన సంఘం నాయకులు మహేష్, సీతారం, మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిలిస్తే సహించేది లేదన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు గిరిజన ప్రాంతంలో చేపడితే ఆ పరిసరాల ప్రాంతంలో ఉన్న కొండలు, చెట్లు వేలాది ఎకరాల భూములు, వన్యప్రాణులు అంతా బూడిదైతాయని చెప్పారు. స్వచ్ఛమైన వాతావరణాన్ని కలుషిత వాతావరణం గా మార్చి అనేక రోగాల బారిన పడి అనేకమంది గిరిజనులు మృతి చెందుతారని చెప్పారు. ఈ విషయంపై అధికారులు స్పందించి హైడ్రోపవర్ ప్రాజెక్టు జీవో తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులతో కలిసి తీర్మానం చేసి గ్రామసభలో ఇవ్వడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి వార్డు మెంబర్ రాజుకు పరామర్శ

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : మండలంలోని పోతంగి పంచాయితీ అంత్రిగూడ గ్రామానికి చెందిన రాజు తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్ ఉన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సొసైటీ బ్యాంక్ ప్రెసిడెంట్ సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గంగాధర్, యువ నాయకుడు దామోదర్ విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రాజుకు వారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విషయాలపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని కొన్ని సలహా సూచనలు ఇచ్చారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులు మనోధైర్యం ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు వచ్చిన తెలుగుదేశం పార్టీ తరఫున మేమున్నామని కుటుంబానికి భరోసా ఇచ్చారు.

ఆది కర్మయోగి అభియాన్ పథకంతో అభివృద్ధి సాధ్యం

సంకాడా పంచాయతీ టిడిపి పార్టీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం సంకాడా పంచాయతీకి చెందిన డింగిరాయ్, చితమామిడి, గోవాడ, సంకాడ కొత్తూరు గ్రామలలో సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు సెక్రెటరీ జ్యోతిరాణి ఆధ్వర్యంలో బుధవారం ఆది కర్మయోగి అభియాన్ పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకాడా పంచాయతీ టిడిపి పార్టీ అధ్యక్షులు దేశగిరి గోవింద రావు మాట్లాడుతూ ఆది కర్మయోగి సెక్షన్ అనేది కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ అధ్వార్యంలో 2025లో ప్రారంభమైనదన్నారు. ఇది గిరిజన ప్రాంతాల్లో అట్టడుగు స్థాయిలో నాయకత్వం సేవాలు బట్వాడా ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడానికి రూపొందించబడిందన్నారు. దేశవ్యాప్తంగా 10.5 కోట్ల గిరిజన జనాభాను లక్ష్యంగా చేసుకుని 20 లక్షల మంది శిక్షణ పొందిన ఆది కర్మయోగులు (కేడార్) ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తారని 550కి పైగా గిరిజన ప్రాధాన జిల్లాలు 30 రాష్ట్రాలు/కేంద్ర పాలిట ప్రాంతంల్లో మొత్తం 1లక్ష గిరిజన గ్రామాల్లో సెక్షన్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. పథకం అమలు కోసం విడతల ప్రకారం రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిలో మోడల్ పద్ధతులు ఉపయోగించబడతాయ. ఆది కర్మయోగి అభియాన్ పథకానికి ప్రత్యేకమైన కేంద్ర బడ్జెట్ మొత్తం ప్రకటించినప్పటికి దీని అమలు సహ గ్రామ అభివృద్ధి నాయకత్వ శిక్షణ మిషన్ స్థాయిలో మొత్తం గిరిజన సంక్షేమ బడ్జెట్ నుంచి అభివృద్ధి ప్రాణాళికలు సాగుతాయని ఖచ్చితమైన బడ్జెట్ మొత్తం పబ్లిక్ కుర్తగా పెర్కొనపడలేదు కానీ మౌళిక పెట్టుబడులకు అవసరమైన నిధులు కేటాయించామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. యవత్ రాష్ట్రాలు జిల్లాలో శిక్షణ కేంద్రాలు మాస్టర్ ట్రైనర్ల ఉన్నాయని గ్రామస్థాయిలో గవర్నస్ ల్యాబ్ కార్యక్రమలు ద్వారా మార్పుతీసుకురావటం ప్రారంబించారని అన్నారు. ఈ ఉద్యమంలో ప్రభుత్వం జీవనోపాధి ఆరోగ్యం, సంస్కృతి విధ్య యువత స్వచ్ఛంధ సేవా సంస్థలు పనిచేస్తాయాని అన్నారు. 2047 నాటికి విక్షిత్ భారత్ వికసిత్ దేశం లక్ష్యాని చేరుకోవటం ప్రధాన లక్ష్యమని అన్నారు ప్రజాస్వామ్య పాలాన అభివృద్ధిలో ప్రజలు బాగస్వామ్యం గిరిజన ప్రాంతాల్లో అధికంగా అమలు జరిగే అవకాశం ఉందాన్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ దిశగారి నాగులమ్మ, పంచాయతీ సెక్రెటరీ, కూటమి నాయకులు మామిడి నాగేంద్ర, దేశగిరి సంజీవరావు మామిడి చంటిబాబు సద్ద బుజ్జిబాబు జర్త బాబురావు, దుచ్చరి కోటిబాబు డొంబూరు చిట్టిబాబు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం

మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు జూర్రా వెంకటలక్ష్మి

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో గల వెలుగు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు జూర్రా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వెలుగు ఏపిఎం సూర్యారావు పర్యవేక్షణలో సూపర్ జీఎస్టి, సూపర్ సేవింగ్స్ పై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ వలన పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, దీనివలన వ్యాపారాలు బాగా జరుగుతాయని, ప్రతి కుటుంబానికి డబ్బులు ఆదా అవుతాయని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిసి భూలక్ష్మి, వివోఏలు వెంకటలక్ష్మి, కొండమ్మ, దీవెన బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని రింతాడ సచివాలయ సిబ్బంది, హెల్త్

డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రజలకు సూపర్ జీఎస్టీ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. నిత్యవసర సరుకులు సూపర్ జీఎస్టీ వలన ధరలు తగ్గి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని,గృహ నిర్మాణాలపై సిమెంటు, ఐరన్ ముడి సరుకులలో సూపర్ జీఎస్టి వల్ల ఎంతో మేలు కలుగుతుందన్నారు. మోటార్ వాహనాలు కొనుగోలుపై ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వివరించారు. నిత్యవసర సరుకులు ఏమైనా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే తమరుకు కంప్లైంట్ చేస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు .సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ప్రజలకు అనేక విధాలుగా సూపర్ జీఎస్టీ విధానాన్ని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0పై అవగాహన, ర్యాలీ

విశాలాంధ్ర-జికే విధి : జీకే వీధి మండల కేంద్రంలో ఎంపీడీవో రమణబాబు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆధ్వర్యంలో జిఎస్టి 2.0పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అమలతో కొంతమంది నిత్యవసర వస్తువులపై పన్ను స్లాబులు తగ్గిన కారణంగా వినియోగదారులకు సరసమైన ధరలకు ఆ వస్తువులు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. జిఎస్టి 2.0 సంస్కరణలు సెప్టెంబర్ 25 2025 నుంచి అమల్లోకి వచ్చాయని, ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యం పన్ను వ్యవస్థను సరళీకృతం చేసి సామాన్య ప్రజలకు వ్యాపారులపై భారం తగ్గించడమేనన్నారు. అనంతరం ఒకే దేశం ఒకే పన్ను విధానం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ వంటి నినాదాలతో జీకే వీధి మండల కేంద్రం సంతలో అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణబాబు, జికె వీధి టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు కోర్ర బలరాం, నలిని కృష్ణ, సర్పంచు కె సుభద్ర, పసుపులేటి రామకృష్ణ, ముక్కల మహేష్, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షుడుగా గబులంగి గణేష్ నియమకం

విశాలాంధ్ర-జికే వీధి : గూడెం కొత్త వీధి మండలం నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షుడుగా గబులంగి గణేష్ నీ నియమిస్తున్నట్లు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చైర్మన్ టీఎస్ రామచంద్ర నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గబులంగి గణేష్ మాట్లాడుతూ మండలం పరిధిలో ఉన్నటువంటి ప్రజలకు ఎన్ హెచ్ ఆర్ పిఎఫ్ ద్వారా మానవ హక్కుల పరిరక్షణ ఆర్డినెన్స్ ప్రకారం ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని, మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్న నా వంతు పరిష్కారం దిశగా కృషి చేస్తానని పీసా మండల కార్యదర్శి, జనసేన పంచాయతీ ప్రధాన కార్యదర్శి, నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షుడు గబులంగి గణేష్ అన్నారు.

రీ సర్వేతో రైతులకు ప్రయోజనం

విశాలాంధ్ర-పాలకొండ : ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వేతో రైతులకు పూర్తి ప్రయోజనం చేకూరుతుందని తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి అన్నారు గురువారం పాలకొండ మండల పరిధి అంపిలి గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించారు గతంలో జరిగిన తప్పులను ఈ రీ సర్వే ద్వారా సరిదిద్దుతామని తెలిపారు రైతులకు వాస్తవ భూ వివరాలు హక్కులు సమకూరుతాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ధాన్యం సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఖరీఫ్ కాలంలో చాలా జాగ్రత్తలు పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా అన్న నివేదిక అందజేయా లన్నారు. గత సంవత్సరం అనుభవాలు దృష్ట్యా ఏమన్నా సమస్యలు ఉంటే తెయజేయాలన్నారు. అలాగే మార్కెట్ కమిటీ అధికారులు అన్ని ఆర్బికేలు, నిల్వ గోదాములు తనిఖీ చేసి ఖాళీ స్థలాలు వాటి వివరాలు నివేదికలు అందజేయాలన్నారు. తూనికలు కొలతలు అధికారులు ఆర్బికేలులో ఉన్నటువంటి తూనికల పరికరాల పనితీరుని పరిశీలించాలన్నారు. అలాగే తేమ కొలిచే యంత్రాలు పరిశీలించి కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. నిల్వలను మిల్లులకు తరలించేందుకు సకాలంలో వాహనాలను సమకూర్చాలని ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా వాహనాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ధాన్యం వర్షాలకు తడవకుండా ఉండేందుకు ప్రతి ఎంఎస్పి సెంటర్లలో వందకు పైగా టార్పాలియన్స్ రైతులకు అందుబాటులో ఉంచాలని డీఎం సివిల్ సప్లైస్ వారిని ఆదేశించారు. అదేవిధంగా రాగి కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించి ఎంత కొనుగోలుకు వస్తుందో తెలియజేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి యస్ బి యస్ నంద్ , జిల్లా పౌర సరఫరాల అధికారి & జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వి మోహన్‌బాబు, రవాణాశాఖాధికారి ప్రకాష్‌రావు, జిల్లా సహకారశాఖాధి కారి రామకృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనులను బహిష్కరిస్తాం : ఎంఈఓకి వినతి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం రాష్ట్ర ఫ్యాప్టో సంఘం పిలుపు మేరకు నేడు మండల విద్య శాఖ అధికారి యం. ఆనందరావుకు సీతంపేట మండల ఫ్యాప్టో బృందం ఆధ్వర్యంలో విద్యా బోధనకు ఆటంకం కలిగించే బోధనేతర పనులను రేపటి నుండి (10/10/2025) బహిస్కరిస్తున్నాం అని వినతి పత్రం ఇచ్చి తెలియజేశారు.కేవలం విద్యార్థుల హాజరు., ఉపాధ్యాయుల హాజరు., మధ్యాహ్న భోజన పథకం కు సంబంధించిన పనులు మాత్రమే చేపడుతామని.. మెమొరాండం ఇవ్వడం జరిగినది అన్నారు.ఈ కార్యక్రమంలో పాలక పురుషోత్తం, కుండంగి కృష్ణారావు, పాలక క్రిష్ణారావు, మీనక బాబురావు పాల్గొనటం జరిగినది.

కురుపాంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- ప్రతీ విద్యార్థీ ఆరోగ్య వంతంగా ఉండాలి
- గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, వ్యాక్సినేషన్‌పై అవగాహన తప్పనిసరి
- గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పై నిరంతర పర్యవేక్షణ చేయాలి
- మృతిచెందిన విద్యార్థులు కుటుంబాలకు పరామర్శ
- నెలాఖరులోగా కురుపాం సిహెచ్సీ నూతన భవనాలు అప్పగించాలి

విశాలాంధ్ర-కురుపాం: కురుపాంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మన్యం కలెక్టర్ ఎన్ ప్రభాకర్‌రెడ్డి ప్రతీఒక్క విద్యార్థీ ఆరోగ్యంగా ఉండాలని అందుకు అవసరమైన కార్యచరణతో మండల పరిషత్, వైద్య శాఖ సంయుక్తంగా పనిచేయాలని ఆదేశించారు. గురువారం జాయింట్ కలెక్టర్ స్వప్నిల్ కుమార్ జగన్నాథ్‌తో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో సందర్శించీ ప్రతీ ఒక్క ఉద్యోగి పనితీరు ,సంబంధించిన రికార్డుల ను పరిశీలించారు. రోజు వారి పారిశుద్ధ్య పనులు నిర్వహణపై వివరాలు ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరిని ప్రశ్నించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పంచాయతీ కార్యదర్శిలు ఈఓఆర్డీ ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా జరగాలని అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేపట్టిన ఆయన ఓపి రికార్డుల పరిశీలించారు. వివిధ పాతశాలలు నుంచి వచ్చిన విద్యార్థులు తో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు.

గర్భిణీలు-బాలింతలకు అవగాహన కల్పించాలి : ఆసుపత్రికి వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చిన వివిధ గ్రామాల్లో నుంచి వచ్చిన గర్భినీలు తో ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం ,వ్యాక్సినేషన్ ,వైద్య పరీక్షలు ఏఏ నెలలో చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారని కొమరాడ మండలం శిఖవర గ్రామానికి చెందిన బట్లబద్ర రాజేశ్వరి అనే గర్భినీ ని ప్రశ్నించారు. తనకు తెలియదని అనటం తో గ్రామాల్లో గర్భినీలు ,బాలింతలకు ఆరోగ్య వంతమైన కాన్పు కు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవగాహన కల్పించాలని, అందుకు కరపత్రాలు ముద్ర చేయాలని ,వీడియో ల ద్వారా చైతన్య పరచాలని డిఎంహెచ్ఓ డా బాస్కరరావును ఆదేశించారు. అలాగే ఆసుపత్రికి వైద్య పరీక్షలు కు వచ్చే రోగాలు యొక్క ఫోన్ నంబర్ ,ఊరు ,పూర్తి వివరాలు ,గుర్తించిన వ్యాధి రికార్డుల లో నమోదు చేయాలని వైద్యులు లను ఆదేశించారు. గర్భినీలు, బాలింతలకు సాదారణ రోగులకు కలవకుండా విడివిడిగా వైద్య సేవలు అందించేందుకు వసతులు కల్పించాలని డిఎంహెచ్ఓ భాస్కరరావు ను సూచించారు.

నెలాఖరులోగా నూతన భవనాలు అప్పగించాలి : గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం ను గురువారం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ,జాయింట్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ పరిశీలించారు. పెండింగ్ పనులు పూర్తి చేసి నెలాఖరులోగా అప్పగించాలని నిర్మాణ సంస్థ సిబ్బందికి ఆదేశించారు.ఇంకుడు గుంతలు -6, సిసి కాలువ, అప్రోచ్ సిసి రోడ్డుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఎంపిడిఓ జె.ఉమామహేశ్వరిని ఆదేశించారు.

మృతిచెందిన విద్యార్థులు కుటుంబ సభ్యులకు పరామర్శ : గురుకులంలో చదువుతూ హెపటైటిస్-ఎ సోకి కంబగూడలో మృతి చెందిన పువ్వల అంజలీ , కెజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన తోయక కల్పన ఇళ్ళకు వెళ్లి జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ పరామర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు తల్లి తండ్రులకు పాతశాలలో అసౌకర్యం, వైద్య పరంగా విద్యార్థులు పడిన ఇబ్బందులు కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్లక్ష్యం ను చాలా సీరియస్ తీసుకుందని ,జిల్లా యంత్రాంగం శతశాతం అప్రమత్తంగా పని చేస్తోందని తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించండి

సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలు పరిశుభ్రత పై దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆయనఅన్నారు గురువారం గిరిజన సంక్షేమ బాలుర పాతశాల, బాలికల ఆశ్రమ ప్రాథమికోన్నత పాతశాల, ఉలిపిరిలోని బాలికల ఆశ్రమ ప్రాథమికోన్నత పాతశాలలను తనిఖీ నిర్వహించారు ముందుగా వంట గది, భోజనశాలలను క్షుణ్ణంగా పరిష్కరించారు అనంతరం విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనం విషయంలో రాజీ పడితే ఎంతటి వరకు అయినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు విద్యార్థులకు వేడిగానే ఆహారం అందించాలని, బలవర్ధకమైన పదార్థాలను అందించాలని ఆదేశించారు. కాచి చల్లర్చిన మంచి నీటినే విద్యార్థులకు ఇవ్వాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యత పరిమాణాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, పాడైపోయిన, కుళ్ళిన ఆహార పదార్థాలను ఉపయోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు జేసీ ఆదేశించారు విద్యార్థులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన ఉపేక్షించకుండా తక్షణమే స్థానిక పిహెచ్సి, సిహెచ్సిలకు తీసుకువెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించి, అవసరమైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ శాఖ అధికారుల సమన్వయంతో త్రాగు నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహించాలన్నారు పాతశాలల తరగతి గదులు, వసతి గృహాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, బ్లీచింగ్ చల్లాలని, పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేయాలన్నారు. విద్యార్థులు, వసతి గృహ సిబ్బంది, ఆహారం వండి పెట్టె సిబ్బంది తరచూ చేతులు సబ్బు లేదా శానిటైజర్‌తో శుభ్రపరచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఫెయిర్ ప్రైస్ షాప్ లను పరిశీలించారు. అక్కడి నుండి కూనేరు, రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్యంద్రాన్ని జెసి తనిఖీ నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్యంద్రాలపై ఉన్న మందులపై ఆరా తీశారు అత్యవసర మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సిహెచ్ సత్యనారాయణ ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు ఎంఈఓ టు గులిపిల్లి చింతరప్పరావు విఆర్ఓ ప్రవీణ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళిత ద్రోహి చంద్రబాబే...

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : చంద్రబాబు హయాంలోనే దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చిత్తూరులో అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాడిని వైసీపీపై నెడుతూ రాజకీయం చేస్తున్న టీడీపీ నాయకులే అసలైన దళిత ద్రోహులని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు అన్నారు. దళిత ప్రజాప్రతినిధులు, నాయకులు సమక్షంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై గల అంబేద్కర్ విగ్రహాన్నీ పసుపు నీళ్లతో శుద్ధిచేసి నివాళులర్పించారు. చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాన్ని వైసిపి పై నెట్టుతూ వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిపై టిడిపి నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహం వద్ద తమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని దళిత ద్రోహి అని విమర్శించడం హాస్యాస్పదమన్నారు.చంద్రబాబు ప్రభుత్వం లోనే దళితులను ఎదగనీయకుండా చిత్రహింసలకు గురిచేస్తున్న వైనాన్ని యావత్ రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారని కూటమి ప్రభుత్వంలోనే దళితులకు తీరని అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పడే 16 నెలలు గడుస్తున్నప్పటికీ పార్వతీపురం నియోజకవర్గంలో ఒక దళిత నాయకుడికి కూడా ఏ పదవి ఇవ్వకుండా దళితులను అణగదొక్కుతున్నారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే విజయవాడ నడిబొడ్డులో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మించి దళితుల ఆత్మ గౌరవాన్ని మరింత పెంచారని, అలానే చట్టసభల్లో దళితులకు ఎంతో ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు కోల సుధాకర్ కౌన్సిలర్ సభ్యులు నిమ్మకాయల సుధీర్, వందాన నేతాజీ, స్టేట్ ఎస్ఎస్-ఎల్ ప్రధాన కార్యదర్శి గండి భాగ్యవతి, స్టేట్ ఆర్టిఐ ప్రధాన కార్యదర్శి దేవువల్లి నాగరాజు, స్టేట్ కార్యదర్శి కాగాను ప్రకాష్, సీనియర్ నాయకులు గండి లక్ష్మీ, గండి ప్రభావతి, సొండి గోపి, కోల క్రాంతి, చింతాడ రాజేష్, సొండి నారాయణరావు, పట్టణ దళిత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడి క్షమించరానిది

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతోనే వైసిపి నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేశారని, అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడిని క్షమించరాని నేరమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాలభిషేకం, పూలభిషేకం చేసి నిరసన తెలియజేశారు.చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో వైసిపి పేటీయం గాళు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన ఘటనను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల కోసం పోరాడి వారికి సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని ఎమ్మెల్యే అన్నారు. దళితుల దృష్టిలో దేవునితో సమానుడైన అంబేద్కర్ ని అవమానం జరిగిందని అది జాతీయ అవమానంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మోడల్ ఫాదర్ ఆఫ్ ఇండియా గా గుర్తింపబడ్డ ఆయన సిద్ధాంతాలు ఆశయాలు పై జరిగిన దాడిని తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంది గానీ రాజారెడ్డి రాజ్యాంగం నడవదని, జగన్మోహన్ రెడ్డి దీనిని గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఇటువంటి చర్యలు సహించరానివని అన్నారు. ప్రజలిచ్చిన తీర్పుని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. సమాజంలో దళితులకు న్యాయం జరుగుతుందంటే అది అంబేద్కర్ పుణ్యమే అని అటువంటి వ్యక్తి విగ్రహాన్ని దహనం చేసేంత నీచానికి ఒడి కట్టడం సరికాదన్నారు. జగన్ జాతీయ దళిత ద్రోహిగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే దళితులంతా తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

బాలికల్ని సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు పరామర్శ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాతశాలలో గిరిజన బాలికలకు ఒకేసారి సుమారు 150 మంది విద్యార్థినులకు పచ్చకామెర్ల వ్యాధి సోకి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికల్ని గురువారం సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. సంగం పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని వారిని అడిగి తెలుసుకుని పిల్లల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే చనిపోయిన పిల్లల కుటుంబాలకు ఎక్స్రేషియా 10 లక్షలు ఇమ్మని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-సీతంపేట : మండలం జామితోట గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువులపై తగ్గించిన జీఎస్టిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్న పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పడాల భూదేవి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలను ఏడాదిన్నర కాలంలోనే అమలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సవర కుంపి, ఏఎంసి డైరెక్టర్ మూర మోహన్, సవర మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్న మంగళాపురంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ మండల పరిధి చిన్నమంగళాపురం గ్రామంలో గురువారం విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు డాక్టర్ సాయి శంకర్ మేనేజర్ రవి శ్రీకాంత్ రోగులకు వైద్య సేవలను అందించారు వైద్యులు సాయి శంకర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు మాజీ సర్పంచ్ కిమిడి కాసిం నాయుడు జనసేన నాయకులు గౌర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో 104 వాహన సేవలు సద్వినియోగపరుచుకోవాలి

జిల్లా మేనేజర్ ఎస్ కృష్ణ

విశాలాంధ-సీతంపేట: మండలంలో 104 వాహనం వైద్య సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ అన్నారు. గురువారం సీతంపేట మండలం కుసిమి వి.హెచ్ సి లో ఉన్న 104 వాహనంలో ఎక్విప్మెంట్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. పలు వివరాలను అడిగి వాహనంలో అన్ని రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు. వాహనాన్ని తనిఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని అలాగే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదయినా మేజర్ ప్రాబ్లమ్స్ ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని, తీసుకుని వచ్చినట్లైతే వెంటనే అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది ఉన్నారు.

మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన హరించుకుపోతున్న బోధనా సమయం : ఫ్యాప్టో

విశాలాంధ్ర-వీరఘట్టం : మండల ఫ్యాప్టో నాయకులు మండల విద్యాశాఖ అధికారి డి గౌరు నాయుడు మెమొరండం అందజేశారు. రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ నిర్ణయం మేరకు అక్టోబర్ 10వ తేదీ నుండి బోధ నేతర పనులు, విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధ నేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని పలు దఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఏమాత్రం పట్టించుకోనుందున బోధనేతర పనులు విద్యాశక్తి కార్యక్రమాలు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు మజ్జి పైడిరాజు, ఎం మురళి, ఆర్ ధనుంజయ నాయుడు, బి దుర్గాప్రసాద్, ఎం నరహరి, బి రామారావు, కే సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముడుపుల పూజలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక శ్రీలక్ష్మినరసింహస్వామిఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు వివిధ ప్రాంతాలనుండి వేకువజాము నుండే భక్తులతో ఆలయం కిటకిటలాడినది. శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న ముడుపుల పూజలకు అనూహ్య స్పందన లభిస్తున్నట్లు ఆలయ ప్రధానఅర్చకులు వీసపాట శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, టీటీడీ ధర్మకర్త కె.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పాత భక్తులతోపాటు కొత్తగా భక్తులు ఎక్కువ మంది ముడుపులు కట్టినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. ముడుపులు పూజలకు దూర ప్రాంతాల నుండి ఎక్కువ మంది వస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు.ఉదయం నుండి రాత్రి భక్తులు ముడుపుల పూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు,పూలు స్వామివారికి పెద్ద ఎత్తున అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది.ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలోజరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోటి భక్తులు తెలిపారు. ముడుపులు పూజలకు వస్తున్న భక్తులు నిర్మలమైన మనస్సుతో పూజలు చేస్తూ 27సార్లు ఆలయంచుట్టూ మంత్రాల ఉచ్చరిస్తూ ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. ఈపూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణ భారతిలతోపాటు భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధానఅర్చకులతో పాటు కె.మురారి, పవణ్ కళ్యాణ్ ఆచార్యులు, విహారి, ప్రసాద్, మనోజ్, శ్రీకర్లు తదితర అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

అట్రాసిటీ బాధితులకు పెన్షన్ బకాయి సొమ్ము మంజూరుకు ఉత్తర్వులు జారీ : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : 2019లో ఎస్సీ ,ఎస్టి అట్రాసిటీ కేసులో హత్యకు గురై మృతిచెందిన జిల్లాలోని పాచిపెంట మండలం మోసూరు గ్రామ నివాసి గండిపల్లి తౌడు భార్య గండిపల్లి అచ్చమ్మకు మంజూరు చేసిన పెన్షన్ డబ్బులను ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి గురువారం తెలిపారు. 2019 సంవత్సరంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసులో హత్యకు గురై మృతి చెందిన గండిపల్లి తౌడు భార్య గండిపల్లి అచ్చమ్మకు ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి %ూ్‌తీశీషఱఎ్రావఅంఱశీఅ ఎఱఱ్‌షఎ జశీఏజూవఅయ్‌ఱశీఅ% ప్రకారం 2023 మేనెల నుండి 2025 ఆగష్టునెల వరకు చెల్లించాల్సిన పెన్షన్, కరువు భత్యముతో సహా మొత్తం బకాయిసొమ్ము లక్షా 81వేయి 236 రూపాయలను వారి వ్యక్తిగత ఖాతాకు జమ చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఈమొత్తం పి.ఎఫ్.ఎమ్.ఎస్ ద్వారా వారి వ్యక్తిగత ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

మలేరియా నివారణకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మలేరియా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్పెషలిస్టులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ, అప్రమతంగా ఉండేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మలేరియా ఉన్న గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. దోమలు గుడ్లు పెట్టకుండా, ఇంటి చుట్టూ నిలిచిపోయిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచిస్తూ, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే దోమలు వ్యాప్తి చెందకుండా యాంటీ లార్వాను చేయించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు రాత్రి పూట దోమతెరలు వినియోగించుకునేలా సూచించాలని, అనుమానంగా ఉన్న వారిని గుర్తించి రక్త పరీక్షలు జరిపి, నిర్ధారణ అయితే మందులు అందించాలని తెలిపారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ఏపీఓ ఏ.మురళీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎం.శ్యామల, జిల్లా మలేరియా అధికారి వై.మణి, జిల్లా విద్యాశాఖాధికారి బి. రాజ్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆర్.కృష్ణవేణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి

జాయింట్ కలెక్టరు యశ్వంత్ కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం జిల్లా ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ కాబడి ఇంటికి వెళుతున్న పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని, తద్వారా రోగాలు దరిచేరవని సంయుక్త కలెక్టర్ & ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతీ విద్యార్థి ఆహారం తీసుకునే ముందు, తదుపరి, మరుగుదొడ్ల వినియోగం తరువాత చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవడం అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో 90 శాతం వరకు వ్యాధుల రాకుండా నివారించ వచ్చని హితవు పలికారు. కురుపాం గురుకుల పాతశాల విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకున్న అనంతరం 24 మంది డిస్చార్జ్ కావడంతో జెసీ వారిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకొని ఇంటికి వెళుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. వారందరికి ఆహారం ఇచ్చి వాహనాల్లో వారి ఇళ్లకు చేర్చాలని సంబంధిత అధికారులను జెసీ ఆదేశించారు. ఇంటికి చేరుకున్న అనంతరం ఏఎన్ఎం ద్వారా ప్రతీ రోజు గమనిస్తూ ఉండాలని, ఎటువంటి లక్షణాలు కనిపించినా తక్షణమే ఆసుపత్రికి తీసుకురావాలని విద్యార్థుల తల్లితండ్రులకు తెలిపారు. ఇంటికి వెళ్లిన తరువాత కొద్దిరోజుల వరకు సాత్విక ఆహారాన్ని ఇవ్వాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను పాటించాలని స్పష్టం చేశారు. అంతకుముందు విద్యార్థులు చేయవలసిన, చేయకూడని పనులపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి. నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. నాగశివజ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారితా అధికారి ఆర్.కృష్ణవేణి, ఇతర వైద్యులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్యంపై కలెక్టర్ పర్యవేక్షణ

విశాలాంధ్ర-పార్వతీపురం : కురుపాం గురుకుల పాతశాలలో అస్వస్థతకు గురై కోలుకున్న విద్యార్థులఇళ్లను జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి స్వయంగా సందర్శించి వారి ఆరోగ్యం, ఇంటి పరిశుభ్రత, ఆహారపు అలవాట్లను పరిశీలించారు. తల్లితండ్రులతో మాట్లాడి పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 70 మంది విద్యార్థులు కోలుకుని డిశ్చార్జ్ కాగా,మరో 12 మంది ఈ రోజు ఇంటికెళ్లనున్నారని తెలిపారు. ఆరోగ్యంగా, శుభ్రతగా ఉండే మన సంస్కృతినే పిల్లల్లో పెంపొందిద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నామని, ప్రతి పాతశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, మంచినీటి ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ చేసినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి, తల్లితండ్రులు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మరుగుదొడ్లను వినియోగించాలని సూచించారు. అస్వస్థతకు గురైన వారి కోసం అన్ని రకాల మందులు, వైద్యులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, ఎక్కడా ఎటువంటి చిన్న లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చిన్నపాటి లక్షణాలు కనిపించినా వెంటనే ఆశా వర్కర్ లేదా ఏఎన్ఎంకు తెలియజేస్తే ఇంటికే వాహనం పంపి వైద్యసేవలు అందించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఏ చిన్న ఇబ్బంది ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ తక్షణమే అప్రమత్తమై వేగంగా పనిచేసే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని కలెక్టర్ చెప్పారు. కురుపాంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎంపీడిఓ కార్యాలయంతో పాటు దండుసుర గ్రామంలోని ప్రతి ఇంటిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వృద్ధులు, గర్భిణీలు, పిల్లలు, విద్యార్థులు, యువతను కలిసి ముచ్చటించారు. ఆసుపత్రిలోని రికార్డులను తనిఖీ చేసి, అందుతున్న వైద్యసేవల పట్ల వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల పాతశాల విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో వారందరినీ ఆసుపత్రిలో చేర్చడం జరిగిందని అన్నారు. గత తొమ్మిది రోజులుగా పిల్లలందరికి రెండు మూడు విడతలుగా పరీక్షలు నిర్వహించి, ఎవరికైతే జాండీస్ లక్షణాలు ఉన్నాయో అటువంటి వారందరినీ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని చెప్పారు. ఎవరైతే పాతశాలలో చదివారో వాళ్ళ గ్రామాలను, వారి ఇళ్లను సందర్శించి పరామర్శించడం జరిగిందని అన్నారు. ఇప్పుడున్న విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులందరూ త్వరగా కోలుకొని డిశ్చార్జ్ కాబడి వారి ఇళ్లకు వెళుతున్నట్లు తెలిపారు. ఇది హెపటైటీస్ - ఎ అనే వైరస్ అని, సాధారణంగా శరీరం తనకు తానే నయం చేసుకోగలిగే గుణం కలిగి ఉంటుందని వైద్యులు తెలియజేసినట్లు చెప్పారు.కావున ఎవరూ భయాందోళనకు గురికావలసిన అవసరం లేదని, అయితే బలహీనంగా ఉన్నవారు, సరైన బరువు, ఆరోగ్యం లేనివారు తప్పనిసరిగా ఆసుపత్రికి రావాల్సి ఉంటుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉండే వారిపై దీని ప్రభావం ఉండదని, ఇది ప్రమాదకరమైనది కాదని ప్రస్తుతం అందరికీ అవగాహన వచ్చినట్లు చెప్పారు. అయినప్పటికీ ప్రతి విద్యార్థినికి ఏఎన్ఎం,కార్యదర్శి, విఆర్ఓలను అటాచ్ చేస్తూ వారి బాగోగులను ప్రతి రోజూ తెలుసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆసుపత్రికి వెళ్లిన వారు కూడా త్వరగా కోలుకొని డిశ్చార్జ్ అవుతున్నారని అన్నారు. విద్యార్థులు కూడా స్వచ్ఛందంగా వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారని, అనుమానంగా ఉన్నవారికి పరీక్షలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాథమికంగా దీనిపై ఎవరూ ఖంగారుపడాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవడం,వ్యక్తిగత శుభ్రత పట్ల తల్లితండ్రులు,విద్యార్థులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : కలెక్టర్

విశాలాంధ్ర,పార్వతీపురం : జిల్లాలో ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. ప్రతి పాఠశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, మంచినీటి ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ చేసినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి, తల్లితండ్రులు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మరుగుదొడ్లను వినియోగించాలని సూచించారు. అస్వస్థతకు గురైన వారి కోసం అన్ని రకాల మందులు, వైద్యులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, ఎక్కడా ఎటువంటి చిన్న లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చిన్నపాటి లక్షణాలు కనిపించినా వెంటనే ఆశా వర్కర్ లేదా ఏఎన్ఎంకు తెలియజేస్తే ఇంటికే వాహనం పంపి వైద్యసేవలు అందించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఏచిన్న ఇబ్బంది ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ తక్షణమే అప్రమత్తమై వేగంగా పనిచేసే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని కలెక్టర్ చెప్పారు.

మున్సిపాలిటీలో 'మైండ్ గేమ్'

- తాత్కాలిక చైర్ పర్సన్ నియామకంపై ఆరోపణల వెల్లువ
- పాలకవర్గాన్ని పక్కతోవ పట్టించారంటున్న ప్రజా సంఘాలు
- కమిషనర్ వ్యవహార శైలిపై ఫిర్యాదు చేశా : మున్సిపల్ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపాలిటీలో గత కొన్ని నెలలుగా పాలకవర్గంలోని వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య పాలకవర్గ సమావేశాలలో వివాదాలు చోటుచేసుకుని సమావేశాలు వాయిదా పడిన విషయం పట్టణ ప్రజలకు తెలిసిందే.గతంలో కూటమి ప్రభుత్వం ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ బోను.గౌరీశ్వరిని పదవి నుంచి తొలగించేందుకు అవిశ్వాసం ప్రవేశపెట్టి విఫలమైన నాటి నుంచి నేటి వరకు ఆమెను పదవి నుంచి తొలగించేందుకే కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో సదరు మున్సిపల్ చైర్ పర్సన్ సమావేశం ప్రారంభించి ఎనిమిది అంశాల వరకు ఆమోదం తెలిపిన తరుణంలో పలువురు పాలకవర్గ సభ్యులు, చైర్ పర్సన్ మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్న సందర్భంలో మిగిలిన అంశాలను కూడా ఆమోదించడం జరిగిందని సదరు మున్సిపల్ చైర్ పర్సన్ బెల్ల కొట్టి సమావేశాన్ని ముగించడం జరిగిందని చెప్పి బయటకు వచ్చిన సందర్భంలో శాసనసభ్యుల ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జె.శ్రీనివాసరాజు మంత్రి ఉమామహేశ్వరీని తాత్కాలిక చైర్‌పర్సన్‌గా నియమించుకోవచ్చని సూచించడంతో కూటమి ప్రభుత్వ సభ్యులందరూ మౌఖికంగా ఆమోదించడం జరిగింది.అయితే వాస్తవానికి మున్సిపల్ చట్ట నియమ నిబంధనల ప్రకారం మున్సిపల్ చైర్ పర్సన్ సమావేశాలకు హాజరు కాని సమయంలో తదుపరి వైస్ చైర్మన్ లను డెలిగేట్ చైర్మన్ గా ఎన్నుకొని సమావేశాలు కొనసాగించాలని, లేదా ఎన్నికల అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల తో పాటు ప్రభుత్వ నిబంధనలను మేరకు నలుగురు డెలిగేట్ చైర్మన్ లను ఎన్నుకోవాలని, చైర్ పర్సన్ వైస్ చైర్మన్లు సమావేశాలకు అందుబాటులో లేని సమయంలో ఈ నలుగురు డెలిగేట్ చైర్మన్‌లలో ఎవరినైనా చైర్మన్ సీట్‌లో కూర్చోపెట్టి సమావేశాలు కొనసాగించాలని నిబంధనలలో పేర్కొనడం జరిగిందని,ఈ నిబంధనలను వక్రీకరించి తాత్కాలిక చైర్ పర్సన్‌ను ఎన్నుకోవడం రాజ్యాంగ విరుద్ధమని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మున్సిపాలిటీలో నలుగురు డెలిగేట్ చైర్మన్లను ఎన్నుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ ఇంతవరకు ఈ మున్సిపాలిటీలో అది జరగకపోవడం చూస్తే మున్సిపల్ నిబంధనల పట్ల ఈ మున్సిపల్ అధికారులకు ఎంత మేర అవగాహన ఉందో అర్థమవుతుందని, మున్సిపల్ నిబంధనలపై పూర్తి అవగాహన లేని కారణంగానే స్థానిక కమిషనర్ నిబంధనలను వక్రీకరించి పాలకవర్గాన్ని తప్పుతోవ పట్టించి నిబంధనలను అపహాస్యం చేశారని, దీని కారణంగా సమావేశంలో తాత్కాలిక చైర్‌పర్సన్ ఆమోదించిన ప్రతిపాదనలు చెల్లుబాటు అయ్యే ప్రసక్తే లేదని పాలకవర్గాన్ని తప్పుతోవ పట్టించే అధికారిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని పలువురు సీనియర్ పాలకవర్గ సభ్యులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ మున్సిపాలిటీలో మైండ్ గేమ్ రాజకీయాలను పక్కనపెట్టి మున్సిపల్ అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నేను వాకౌట్ చేయలేదు : మున్సిపల్ చైర్ పర్సన్

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో మంగళవారం జరిగిన పాలకవర్గ సమావేశం నుంచి నేను వాకౌట్ చేయలేదని సమావేశంలో ఎనిమిది అంశాలకు ఆమోదం తెలిపిన సందర్భంలో పాలకవర్గ సభ్యులు నాతో వాదోప వాదాలు చేస్తున్న సమయంలో అజెండాలోని ప్రతిపాదనలన్నీ ఆమోదించడం జరిగిందని చెప్పి సమావేశం ముగిసిందని తెలియజేసి బెల్ల కొట్టి బయటకు రావడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి తెలిపారు. నాపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజు కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

రాజ్యాంగ విరుద్ధం : సిపిఐ

పాలకవర్గ సమావేశం ముగిసిందని చెప్పి మున్సిపల్ చైర్ పర్సన్ బయటకి వెళ్లిపోయిన సందర్భంలో తాత్కాలిక చైర్ పర్సన్ నియామకం రాజ్యాంగ విరుద్ధమని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ కుమార్ అన్నారు.వాస్తవానికి మున్సిపల్ చైర్ పర్సన్ సమావేశాలకు రానిపక్షంలో వైస్ చైర్మన్‌లతో కానీ డెలిగేట్ చైర్మన్‌లతో గాని సమావేశం నిర్వహించాలని తాత్కాలిక చైర్మన్ తో సమావేశం నిర్వహించిన సంఘటన ఈ మున్సిపాలిటీలో చోటు చేసుకోవడం అధికారుల అవివేకానికి నిదర్శనం అన్నారు.

ప్రజాస్వామ్యానికే అపహాస్యం : పట్టణ పౌర సంఘం

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన చేపట్టిన సమావేశం ముగిసిన అనంతరం తాత్కాలిక చైర్ పర్సన్ నియామకం నిబంధనలకు వ్యతిరేకమని ఈ విషయం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి మాజీ కౌన్సిలర్ పాకల సన్యాసిరావు అన్నారు. ఈ మున్సిపాలిటీలో అధికారులు కూటమి ప్రభు త్వానికి తలవగ్గి నిబంధనలను వక్రీకరించి పాలక వర్గాన్ని తప్పుతోవ పట్టిస్తున్నారని ఇటువంటి అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రస్తుత కమిషనర్ యొక్క ఏకపక్ష నిర్ణయాలతో సిబ్బంది పాలకవర్గ సభ్యులు ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఇకనైనా ఈయన వ్యవహార శైలి మార్చుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

ప్రతీ విద్యార్థి మానసిక ఆరోగ్య వంతులు ఉండాలి

విశాలాంధ్ర-కురుపాం : ప్రతీ విద్యార్థి మానసిక ఆరోగ్య వంతులై ఉండాలని మానసిక ఆరోగ్య కౌన్సిలర్ అర్ అనంతరావు సూచించారు. మానసిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా, గురువారం కురుపాంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ విద్యార్థులలో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. నేటి విద్యార్థులలో తీవ్రమవుతున్న మానసిక ఒత్తిడి, ఆందోళనలను ఎలా ఎదుర్కోవాలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా 'మైండ్ మ్యాటర్స్' అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ముఖ్యంగా 'తల్లిదండ్రుల ఒత్తిడి, అంచనాలవల్ల మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఒత్తిడికి లోనవుతున్న వారికి స్నేహితులు, ఉపాధ్యాయులు అండగా ఉండి, 'మీరు ఒంటరి కాదు అనే ధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు యోగా, ధ్యానం ఆరోగ్యకరమైన జీవనశైలి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుందర రావు మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యం విద్యార్థుల విద్యాభ్యాసంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు తమ మనసును కూడా ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఈ ఏడాది దుర్గమ్మకు భారీ ఆదాయం

వివరాలు వెల్లడించిన దేవాదాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర-పాలకొండ : కలింగఆంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ వాసుల ఇలవేల్పు శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి దసరా ఉత్సవాలలో భక్తుల నుంచి ఆదాయం భారీగా సమకూరింది గురువారం భక్తులు వివిధ రూపాలలో సమర్పించిన కానుకలను ఆలయ ప్రాంగణంలో లెక్కించారు వివిధ రూపాలలో 32 లక్షల 93 వేల 300 వందల 97 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు ముందుగా శరన్నవరాత్రి ఉత్సవాలలో 15 హుండీలు ఏర్పాటు చేయగా ఈ హుండీల ద్వారా 17 లక్షల 98 వేల 58 రూపాయలు సమకూరిందని తెలిపారు,కుంకుమ పూజలతో రెండు లక్షల 61 వేల 650 రూపాయలు వచ్చిందని అలాగే ప్రత్యేక దర్శనంతో 3 లక్షల 14 వందలు రూపాయలు వచ్చిందని వెల్లడించారు,శీఘ్ర దర్శనాల ద్వారా నాలుగు లక్షల 70 ఒక్క వేల రెండు వందల నలభై రూపాయలు సమకూరిందని,ఇతర దర్శనాలతో ఒక వెయ్యి 920 రూపాయలు,ద్విచక్ర వాహనాల పూజలతో నాలుగు వేల యాభై రూపాయలు,నాలుగు చక్రాల వాహనము 900 రూపాయలు వచ్చినట్లు, ఘటోత్సవాలతో 2 వేల 200 రూపాయలు వచ్చిందని,పెద్ద తీర్థం రెండు వేల 600 రూపాయలు సమకూరిందని,కేశఖండనలు ద్వారా 880 రూపాయలు వచ్చినట్లు వెల్లడించారు.భక్తుల విరాళాల రూపంలో నాలుగు లక్షల 50 ఒక్క వెయ్యి తొమ్మిది వందల 79 రూపాయలు వచ్చాయని తెలిపారు.బంగారము 20 గ్రాముల తొమ్మిది వందల మిల్లి గ్రాములు,అలాగే వెండి రెండు కేజీల 50 గ్రాములు వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈవో సూర్యనారాయణ మాట్లాడుతూ గత ఏడాది కంటే ఎనిమిది లక్షల 45 వేల 558 రూపాయలు అధికంగా వచ్చిందని తెలిపారు,ఈ హుండీల లెక్కింపు కార్యక్రమములో తనిఖీ దారు ఎస్ రామారావు దేవాదాయ శాఖ జిల్లా కార్యాలయ సిబ్బంది బి అప్పలనాయుడు ఏపీజీవీ బ్యాంకు సిబ్బంది రెవెన్యూ అధికారులు పోలీసులు సమక్షంలో ఈ లెక్కింపు కార్యక్రమం జరిగింది.